

ఆంధ్రసచిత్రవారపత్రిక

9-1-76
60 పైసలు



ఆఫీసులో హడావిడిగా ఉన్న సమయంలో మజ్దా...







ప్రకాశవంతముగా యుండును, దీర్ఘ కాలము మన్నును.

దీర్ఘ కాలము పోటీ చెయ్యగల ఆస్తి మీకు ఉండుట అనగా మజ్దా ఫ్లోరసెంట్ ట్యూబ్స్ కొరకు తెలివిగా మీ ధనము వెచ్చించుట. మరియు మూడు రకముల ఉపయోగములు కలుగు నన్న వాగ్దానమునకు గ్యారంటీ—

1) ప్రకాశవంతమైన కాంతి కలుగుట మరియు సరియైన వాట్టేజి
2) సరియైన యూనిట్ ఖర్చు ద్వారా ఎక్కువ పొదుపు
3) నమ్మశక్యము కానంత దీర్ఘ జీవనము (మీకు ఆశ్చర్యము కలుగును)


వీటన్నిటి వెనుక—మజ్దా యొక్క సరియైన లోప రహితమైన తయారీ తప్పులకు తావియ్యదు.

మజ్దా ల్యాంప్ కంపెనీ లిమిటెడ్

**అధిక కాంతికీ,
ఎక్కువ జీవనముకు
అది తప్పక**

మజ్దా

THORN గ్రేట్ బ్రిటన్ థరన్ గ్రూప్ యొక్క ఒక సభ్యులు


సొగ్గాడ్ని కౌగిట్లో చుట్టేశా!. సొగ్గత్తెని వదలనని మొండికేశా!!
సురేష్ ప్రొడక్షన్స్
సొగ్గాడు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. బాపయ్య
కథ: బాలమురుగన్ మాటలు: మోదుకూరి జాన్సన్
పాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె. వి. మహదేవన్
ఫొటోగ్రఫీ: విన్సెంట్ కళ: జి. వి. సుబ్బారావు
కూర్పు: మార్తాండ్
ఆంధ్ర-సీడెడ్: నవయుగ
నైజాం: విజయా సురేష్ పిక్చర్స్
NVKR

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

గోల్డ్ హెయిర్ సీమాకపూర్ ముఖచిత్రంతో వెలువడిన మీ (మా) 12.12.75 పత్రిక చాల ఆట్రాక్టివ్‌గాఉంది. పత్రికకే అదొక హైలెట్ అనుకోండి. "మేడి పండు" కథానిక చాలా బాగుంది. 'బాహ్య సౌందర్యం కన్నా హృదయ సౌందర్యమే ముఖ్యం, అని గట్టిగా తెల్పుతోంది. కేవలం పైన పటారం చూసి మురిసి పోయి తీరా లోన లొటారానికి మోసపోతే లాభం లేదు!


'బంధుప్రీతి' కథ కూడా బావుంది. ఇంతకూ వజ్రాన్ని వజ్రంతోనే కోసి, మోసాన్ని మోసంతోనే జయించాలని నిర్ధారణ చేసే కథ. ఇంకా మంచి కథలు వేసి అందించెదరని ప్రార్థన.

సూర్యపోగు శామ్‌బాబు, (మద్రాసు)

జంట కార్టూన్‌లు

26–12–75 సంచికలో వో కార్టూన్ని ఇద్దరు కార్టూనిస్టులు కలిసి ఎలా వేస్తున్నారో వూహించలేకపోతున్నామనిసంపాదకులు(మనలోమాట) లో తెలియజేసారు. నేనూ శ్రీ జయదేవ్ కలిసి "జంట కార్టూన్లు" కొన్ని వేసేం. అందులో భావన ఒకరు తెలియజేస్తే దానికి తగ్గ రూప కల్పన మరొకరు చేసేం. కొన్ని కార్టూన్లలో నేనో బొమ్మని శ్రీ జయదేవ్‌గారో బొమ్మనివేసి, కేప్షన్ ఎవరో ఒకరు రాసేం. మరి కొన్నిట్లో ఒకరు రూపకల్పనచేస్తే కార్టూన్‌కి తగిన భావాన్ని మరొకరు వూహించి రాసేం. ఇలాగే కుమారి రాగతి పండరితోనూ కలిసి కార్టూన్లు వేసేను. ఇంతకుక్రితం శ్రీ జయదేవ్ శ్రీ బాబు కలిసి జంట కార్టూన్లు గీసేరు. అలాగే శంకు రామ కృష్ణగార్లు కూడ జంట కార్టూన్లు గీసేరు.

మురళిరమణ, (మద్రాసు)



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)
శుక్రవారం : 9-1-'76
రాక్షసనామ సం. పుష్యమాస శు. అష్టమి
సంపుటము : 69 సంచిక : 18
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు. 33-80
ఆరుమాసాల చందా – రు. 16-90
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

లోకం పోకడ – ఊమెన్



హైదరాబాద్ నోట్ బుక్

ఉద్యోగులకు ముఖ్యమంత్రి హితవు

ముఖ్యమంత్రి రాష్ట్ర పరిపాలనను చేపట్టి రెండేళ్ళు విజయవంతంగా పూర్తిచేసినందుకు సచివాలయం సిబ్బంది సచివాలయం ఆవరణంలో డిసెంబర్ 10 న జరిపిన అభినందన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఆంధ్ర తెలంగాణా బేధాలు విస్మరించమని చెప్పిన హితవు సముచితంగావుంది. ఉద్యోగులకు అన్ని స్థాయిలలోను ఒకే సంఘం వుండాలని కూడా ఆయన చెప్పారు. నిజం, ఉద్యోగులే నిజానికి సమైక్య సాధనలో ముఖ్యులు. వారు భావ సమైక్యంతో మెలగితే రాష్ట్ర సమైక్యం పటుతరం, పటుతమం అవుతుంది.

దోమలపై దాడి

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిసెంబర్ 15 నుంచి దోమలపై దాడి ప్రారంభించింది. మునిసిపల్ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి దోమలను మట్టుపెట్టేమందులు చల్లడం ప్రారంభించారు. 15 న చింతలబస్తీనుంచి ప్రారంభించి 20 వ తేదీవరకు జనసమ్మర్దం ఎక్కువగా వుండి, మురికివాడలని అనుమానం కలిగిన ప్రతి ప్రాంతంలోను మందులు చల్లే కార్యక్రమం తీవ్రంగా కొనసాగించారు. దోమలు, నల్లులువంటి మానవాశ్రిత క్షుద్ర జీవులు త్వరగా నశించవు, ఎప్పటికప్పుడు వాటిని మట్టుపెడుతూ వుండాలి.


శ్రీ గౌరీశంకర్ చిత్రప్రదర్శనం

''యద్యత్ సాధున, చిత్తేస్యాత్
క్రియతే తత్త దన్యథా''

సహజ చర్మచక్షువుకు రమణీయంగా కనిపించనిది కూడా చిత్రంలో రమణీయ మవుతుందన్న కాళిదాసు సూక్తి, అక్షరాల నిజమనిపించింది నాకు మిత్రుడు శ్రీ గౌరీశంకర్ చిత్రాల ప్రదర్శనం చూచినప్పుడు. కళాభవన్‌లో డిసెంబర్ 1 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు జరిగిన ఈ ప్రదర్శనాన్ని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలెజి ప్రిన్సిపాలు శ్రీఎస్. పి. సేన్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనంలో 15 చిత్రాలున్నాయి. ఇవన్నీ వివిక్త (నైరూప్య) చిత్రాలు. ఏదో కాకతాళీయంగా రూపాలు ప్రేక్షకునికి కనబడితే వేరు. మనం కుప్పగా పోసిన విరిగిపోయిన రిక్షా భాగాలు, లారీభాగాలు, ఇంకా ఏవో వెంట కుప్పలు చూస్తుంటాము. అసహ్యంగా

కనిపిస్తాయి అవి. వాటిని వస్తువుగా ఏరుకున్నారు శ్రీ గౌరీశంకర్ ఈ ప్రదర్శనంలో.

చిత్రాచార్యులు రేఖను, సామాన్య ప్రజలు వర్ణాఢ్యతనూ కోమల హృదయులు అలంకరణను భావుకులు వస్తువును చూస్తారు. అన్నాడు చిత్రాధ్యాయంలో విష్ణు ధర్మోత్తరకారుడు. ఈ లక్షణం పూర్తిగా వర్తిస్తుంది. గౌరీశంకర్ వివిక్త చిత్రావళికి. దివ్యాళీ, బ్లూమూడ్, హార్మనీ, ఎన్విరాన్‌మెంట్, మొదలైన చిత్రాలు వర్ణాఢ్యతతో ఎంతో రంజకంగా ఉన్నాయి. పెంకుచిప్పలను చూస్తుంటే ఏవేవో రూపాలు కనిపిస్తుంటాయి. అలాటి వస్తు చిత్రమే 'ది రిజెక్టెడ్'' చెత్తా చెదారం. వివిధ రూపాల భావనకు అవకాశమిస్తుంది. శ్రీ గౌరీశంకర్ 1961 లో బొంబాయిలోను, 1962 లో హైదరాబాద్‌లోను లలితకళల డిప్లొమాలు పొందారు. ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ స్కాలర్‌షిప్‌తో బరోడా విశ్వవిద్యాలయములో ప్రింట్ మేకింగ్‌లో ప్రత్యేక శిక్షణ పొం



చెత్తా-చెదారం (విరిగిపోయిన రిక్షాభాగాలు)
చిత్రకారుడు : శ్రీ గౌరీశంకర్.

దారు. పెక్కు ప్రదర్శనలలో పాల్గొన్నారు. పది వన్‌మాన్‌షోలు జరిపారు. ఇరవైకి పైగా అవార్డులు, రెండు మార్లు బంగారు పతకాలు పొందారు. ఈయన చిత్రాలను 30 కి పైగా దేశంలోని వివిధ చిత్రశాలలు, చిత్రకళాభిమానుల చిత్రశాలలు ఆదరించి సేకరించుకొన్నాయి. శ్రీ గౌరీశంకర్ తమ వివిక్త, సహజభావుక చిత్రాలతో ఆంధ్రప్రదేశ్ కళాభిమానుల అభిరుచిని ఈ విధంగానే ఉజ్జ్వలం చేస్తూ వుంటారని ఆశిస్తున్నాను.

ఉపశ్రుతి :

"బొంబాయిలో గుర్రప్పందేల మైదానంలో ఇళ్ళు కడుతున్నారట. మలక్‌పేట మైదానం లోనూ ఇళ్ళు కడితేపోలా ?'' అన్నాను రేసు కోర్సు పక్కనే ఇళ్ళున్న కొందరు పెద్దల మను ష్యులను, "సార్, అట్లాంటివేమీ ప్రచారం చేయకండి. ఇప్పుడిప్పుడే ఇల్లు కట్టుకున్నాము. గిరాకీ వుంటుందని'' అన్నారు. ఏకకంఠంతో వాళ్ళు.

— తిరుమల రామచంద్ర

హాస్య డైరీ

దొంగల రాణి

మద్రాసులో 21 ఏళ్ల సరోజ అనే అమ్మాయి పోయిన్నెలలో అడయారులోని ఓ ఇంట్లో తన హస్త కవుశల్యం చూపి, చెంగున గెంతేసి బయటపడేసరికి అప్పుడే రాత్రి కాపలా పోలీసు లటోస్తూ ఆమెనువాటేసు (పట్టుకున్నారనర్థం) కున్నారట. యకాయకి పోలీసుస్టేషనుకు తీసుకు వెళ్లి మర్యాదగా అడిగితే తాను మద్రాసులో అడయారు, మైలాపూరు, మాంబళం, అభిరామపురం మొదలైన పన్నెండు స్థలాల్లో పందొమ్మిది దొంగతనాలు చేసినట్లు చెప్పడమే గాక, ఏయే వస్తువులు ఎక్కడెక్కడ తాకట్టు పెట్టినదీ కూడా, చెప్పేసిందట. ఆమెకు చట్టం తొమ్మిది నెలల జెయిలు శిక్ష విధించిందట. తొమ్మిదేం లెక్క!!

యువతరంపై సినిమాల ప్రభావం

బొంబాయిలో ఓ ఇద్దరు యువకులు ఓ కోటీశ్వరుని పిల్లాడిని ఎత్తుకుపోయి, అబ్బాయి కావాలంటే మాకు వెయ్యి రూపాయలు (ఇంతేనా!) ఇయ్యి. ఈ విషయం పోలీసులకు చెప్పావో మా అబ్బాయికిహ ఇంతే సంగతులు అనో ఉత్తరం రాసి, డబ్బు చేరవేయాల్సిన స్థలం కూడా ప్రకటించారటందులో. ఆ కోటీశ్వరుడేమాత్రం జంకక, ఈ విషయం పోలీసులకు చెప్తే, వారు ముందుగా ఆ ప్రదేశంలో మాటువేశారట. సరిగ్గా ఆ యువకులు కోరిన టైముకు కోరిన డబ్బు ఆ కోటీశ్వరుడు తన కొడుకుతో పంపాడట. ఆ యువకులు గమ్మనొచ్చి డబ్బందుకుంటే, వారిని పోలీసొచ్చి అందుకుందట. ఇదేమిరా అని పోలీసులడిగితే వారు "ఖేల్ ఖేల్‌మె'' అనే హిందీ సినిమా చూసి ఈ విధంగా సంపాదించాలనే వూహ తట్టిందని వినమ్రులై చెప్పారట.

కోడి రామ్మూర్తులు

తమిళనాడులో ఓ పహిల్వాన్ ఒక లాటి చెట్టును తన భుజస్కంధాలతో మోది మోది ఆ చెట్టును నేల కూల్చాడట. సుధాకర్ భీమన్ అనే ఆయన తన మీదనుంచి రోడ్డు రోలరును పోనిచ్చి ఆనక కులాసాగా, దిలాసాగా లేచి నిలబడ్డాడట. ఇది సర్వసాధారణం. బెల్జియమ్‌లో కొన్నేళ్ల క్రితం జాన్‌మాసిస్ అనే ఆయన తన పళ్లతో 84 టన్నుల బరువున్న రైలుపెట్టెలను లాగి కదిలించాడట. ఈయ మొన్నమళ్లీ 113 టన్నుల బరువుగల రైలుకి తాడు కట్టి ఆ తాడు తన నోటితో పట్టుక రైలును ఓ మీటరు దూరం లాగాడట. అం గాక 183 కిలోల బరువున్న ఓ పదార్థాన్ని కూ ఈయన తన పళ్లతో కరిచి పట్టుకుని నెత్తాడట. అహహ!! వాట్సాత్రేస్ట్ ఈ యూజింగ్! నిజంగా జాన్‌మాసిస్ ఘనుడు.

వీధి ముద్దు చేసిన వీరంగం

రెండేళ్ల క్రితం కొత్తగూడెంలో జగన్నా అనే ఓ ఉత్సాహవంతుడు నడిబజారులో ప వగలో కన్నెపిల్లను కవుగిలించుకుని చప్పు ముద్దుపెట్టుకుని, నలుగురూ కొయ్యబారి తే కొనేలోగా అంతర్థానమైపోయాడట. రెండేళ్లూ పోలీసులు విసుగూ విరామం లేకుం దేశమంతా. గాలించి చివరికి బెల్లంపల్లిలో అత పట్టుకుని కొత్తగూడేనికి లాక్కొస్తే కోర్టు వి రించి పద్నాలుగు నెలలు జెయిలు శిక్ష విధించిందటా జగన్నాథానికి . . . హరి పిడుగా!

కారంలో బూడిద

తిరుపతి జనతాబజారులో కుప్పుస్వామినాయుడు అనే ఆయనకు ఓ కొట్టుంది. ఆ కొట్టులో అమ్మే "కారం'' (మిరపకాయల పొడి)లో బూడిద కలిపి అమ్ముతున్న నేరానికి ఆయనకు కోర్టు ఆరు నెలల శిక్ష విధించింది.

కుక్కలు చేసిన ఘనకార్యం

బాగా డబ్బుండి ఆ సంగతి చెప్పడానికి ఎవరు దగ్గర లేక, ఉన్నవారు నచ్చక, నచ్చినవారికి భయపడో, అనుమానపడో ధనికులు ఎప్పుడు ఎవ్వరినీ చేరనివ్వరట. పసిఫిక్‌కి చెందిన బెల్మంట్ అనే చోటవో 78 ఏళ్ల లక్షాధికారిణి మేరీ యులోన అనే ఆమె ఒంటరితనం భరించలేక ఓ నలభై కుక్కలను పెంచుకుందట. ఓ సుముహూర్తాన ఆ కుక్కలకు మిగిలిన మాంసం ఎందు చేయ సంకల్పించి, వండుతూండగా ఆ వాసనకు కుక్కలు ఎగురుకుంటూ వంటింట్లోకి వచ్చేశాయట పూర్తి వంటవ్వందే పెట్టేది లేదు, గెటవుట్ అని కుక్కలను అదిలించేసరికవి అపార్థం చేసుకుని కోపించి, ఒకేసారి ఆమెమీదికి లంఘించి, కొరికి, కొరికి చంపివేశాయట. 78 ఏళ్ల లక్షాధికారిణి మేరీ యులోన భయంకరంగా చనిపోయిందట. నీతి : కుక్కలను నమ్మరాదు— నీతివాక్యాలను తిరుగ రాయవలెను.

దేవీ భక్తుని దుర్మరణం

కోయంబత్తూరు నుంచి కరుమారియమ్మను సేవించడానికి మద్రాసు వచ్చిన 25 ఏళ్ల రామనాథన్ అనే యువకుడు అక్కడి కుళం(కోనేరు)లో స్నానం చేసే ఉత్సాహంలో గమ్మన దిగి, మునిగిపోయాడట. జాలరులు ఎగిరి గంతేసి, అతన్ని ఒడ్డుకు లాక్కొచ్చి చూస్తే, తీరా వారు తెచ్చిన దాతని శవమట!

పరిధి

(గత సంచిక తరువాయి)

పదమూడో తారీఖు పొద్దున్న లక్ష్మి, రఘు లేచి భోగి తలంట్లు పోసుకొనే సరికి దుర్గ, ఆమె భర్త వచ్చారు.

"వదినగారూ! తలంటి పోసుకోండి కుంకుడుకాయ లున్నాయి" అంది లక్ష్మి

"అన్నీ హోటల్లోనే అయ్యాయి, కాఫీ టిఫెన్లతో సహా" అంది దుర్గ

"మీ వదిన స్నానం చేసినా అల్లాగే ఉంటుంది" అన్నాడు దుర్గ భర్త స్నానం చేసకూడా చెయ్యన ట్టుండటంవల్ల లక్ష్మి చెయ్యలేదనుకొంది అని సూచిస్తూ.

"మా అక్కయ్య స్నానం చెయ్యకుండానే చేసినంత శుభ్రంగా ఉంటుంది అందుకని లేదా తెలియదు" అన్నాడు రఘు.

"హాస్యాలకేం గాని వంటపని మొదలు పెడ్దామా? లక్ష్మీ" అంటూ దుర్గ వంటింట్లోకి దారితీసింది. వంట లక్ష్మిని చెయ్యనిచ్చి దుర్గ పైపని అందుకొంది. కూరలు తరిగి ఇచ్చింది. బియ్యం బాగు చేసింది. వంటచేసిన కీర్తి పూర్తిగా లక్ష్మికే ఇచ్చింది.

పదకొండు గంటలయ్యాక "రఘూ వంట వాసనకి మీ బావగారి నోరూరి ఆగలేక పోతున్నారు, భోంచేద్దామా?" అంటూ దుర్గ కంచాలు మంచినీళ్ళు పెట్టింది.

భోజనాలు అయ్యాక కనీసం పెద్ద పండుగకైనా ఇంటిదగ్గర ఉండకపోతే పిల్లలు బాధపడ్తారని చెప్పి దుర్గ, ఆమె భర్త ప్రయాణం కట్టారు, రఘు అభ్యంతరం చెప్పడానికి తావివ్వకుండా.

దుర్గకి కొత్తబట్టలు పెట్టింది లక్ష్మి. ఆపైన రఘు, లక్ష్మి వంగి ఆమెకు, ఆమె భర్తకు నమస్కరించారు.

"మరుసటేడుకి మేనకోడల్ని కనండి" అంటూ దుర్గ దీవించింది వెళ్తూ. "వీలు చూసుకొని మా యింటికి రండి" అంటూ ఆహ్వానించింది దుర్గ వాళ్ళిద్దరిని.

ఆవిడ ఆప్యాయతకి లక్ష్మి కరిగిపోయింది. వాళ్ళు వెళ్ళిపోయాక "చూసావా! లక్ష్మీ! అక్కయ్య బావ మనమెక్కడ కష్టపడి పోతామో అని మనింట్లో ఒక పూట కంటే ఉండలేదు ప్రేమగల బంధువుల పద్ధతే అంత" అన్నాడు రఘు.

*   *   *

చి సౌ లక్ష్మికి,

ఆశీర్వచనలు. నేను ప్రయత్నించగా ప్రయత్నించగా నాకు కెనడా వెళ్ళే అవకాశం వచ్చింది. బాబు యస్. యస్. ఎల్. సి పాసైన ఈ సమయంలో ఆ అవకాశం రావటం నా అదృష్టం. విదేశీ డిగ్రీలకు మనదేశంలో ఉన్న విలువదృష్ట్యా వాడు పై చదువులు కెనడాలోనే చదవటం మంచిది కదా! ఇక్కడ నా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాను. నాకు బాబుకి వండిపెట్టడానికి మీ వదిన్ని తీసుకువెళ్ళక తప్పదుకదా. ఇంటర్ మీడియేట్ చదువుతూ మానేసిన మీ వదినకి ఇంగ్లీషు మాట్లాడటం పెద్ద సమస్య అవుతుందని అనుకోను. అందుకని ఏకంగా మా ముగ్గురికి ఇమ్మిగ్రేషన్ వీసాకి అప్లై చేసాను. పోతే అమ్మ ఒక్కత్తే విశాఖపట్నంలో ఉండాలి. అమ్మ ఒంటరితనంతో బాధపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత నీ మీద పడుతుంది. ఏడాదికోసారో రెండుసార్లో నువ్వు వెళ్ళి చూస్తే చాలు. నేను కెనడా నుంచి రెగ్యులర్‌గా ఉత్తరాలు రాస్తూ ఉంటాను.

మేము సెప్టెంబర్ ఒకటవతారీఖుకు బయల్దేరాలి. ఈ లోపల వీలుచూసుకొని నువ్వు, రఘు, బుజ్జమ్మ రండి.

ఇట్లు
సింహం

> **జరిగినకథ 3:** నరసింగరావ్, లక్ష్మిలు అన్నపూర్ణ శివరామయ్యల సంతానం. పినమామగారి కూతురు సర్పమ్మ వచ్చినప్పుడు అంటీ అంటనట్టుంటుంది అన్నపూర్ణ. ఇల్లు నడిపే మగవాడు - చాకిరీచేసే ఆడదాని తల్లి దండ్రులు, తోబుట్టువులు — వారి కుటుంబాలు మాత్రమే బంధువులని, ఇపుడు మామగారు లేరు కనుక సర్పమ్మ బంధువు కాదని తెగేసి చెప్తుంది అత్త లక్ష్మమ్మతో అన్నపూర్ణ. నరసింగరావ్ సుభద్రలు ప్రేమించి పెళ్ళి చేసుకుంటారు. లక్ష్మి వివాహం జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రఘుతో జరుగుతుంది. శివరామయ్య మరణంతో సుభద్ర అన్నపూర్ణమ్మనుంచి పెత్తనం తీసుకుంటుంది. అత్తమామలు మొగుడు పిల్లలే ఆడదానికి బంధువులు అంటూ నిర్వచిస్తుంది సుభద్ర, లక్ష్మితో. చుట్టాలందరూ మనవాళ్ళు కారని, మనపై ప్రేమాభిమానాలున్న వారే మన వాళ్ళని, పెత్తండ్రికూతురు దుర్గక్క వచ్చినపుడు మూర్ఖంగా ప్రవర్తించబోయిన లక్ష్మికి నచ్చచెప్పి ఒప్పిస్తాడు రఘు.

లక్ష్మి ఉత్తరం చదవటం పూర్తిచేసింది. లక్ష్మికి పెళ్ళయి పదిసంవత్సరాలైంది. కాపురానికివెళ్ళి తొమ్మిదిసంవత్సరాలైంది. ఇన్ని సంవత్సరాలలోను లక్ష్మి పుట్టింటి సమస్యలతో ఎప్పుడూ సతమతమవలేదు. ఆఖరికి నాలుగేళ్ళక్రితం బుజ్జమ్మ పురిటికి కూడా వెళ్ళలేదు, గవర్నమెంటు హాస్పిటల్లో పోసుకొంది. బుజ్జమ్మ పుటినదగ్గర్నుంచి దానికెప్పుడేం దెబ్బతగుల్తుందో. ఎక్కడ పడిపోతుందో అని పంచప్రాణాలు దానిమీద పెట్టుకొని, వెయ్యికళ్ళతో కనిపెట్టుకొని ఉండటం మొదలుపెట్టాక లక్ష్మికి, తన తల్లి తన్నీ అంత జాగ్రత్తగా పెంచి ఉంటుందన్న విషయం లక్ష్మికి అర్థమైంది. అందుకని అన్నపూర్ణమ్మకి నెలకి రెండో మూడో ఉత్తరాలు వ్రాయటం ఏడాదికో ఏణ్ణర్థంకో వెళ్ళి చూడటం అలవాటు చేసుకొంది లక్ష్మి.

సింహం అమ్మనివదలి వెళ్ళడంవిషయంలో సింహానికే బాధా ఉండకపోవచ్చును కాని అమ్మకి? అంత దూరంలో కొడుకుంటే అక్కడ వాడేం కష్టపడిపోతున్నాడో అని అమ్మ ఇక్కడ బెంగ పెట్టుకొంటుంది.

"ఏమిటి లక్ష్మీ! అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?" అంటూ వచ్చాడు రఘు. లక్ష్మి ఉత్తరం అందించింది. రఘు చదివి "మీ అన్నయ్య లక్కీ ఫెలో. కంగ్రాట్యులేషన్స్ చెప్తూ ఉత్తరం రాయి" అన్నాడు.

"మా అన్నయ్య లక్కీ ఫెలోయే! కాని పాపం మా అమ్మ ఒక్కత్తి విశాఖపట్నంలో ఉండొద్దూ?" అని లక్ష్మి తన బెంగ బయట పెట్టింది.

"మీ అన్నయ్య మీ అమ్మగారిని కూడా తీసుకొని వెళ్తే సరి. మా ఫ్రెండొకడు కెనడాకి